


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 214, పేజీలు - 08
ఆదివారం, డిసెంబర్ 15, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




## 2034లోనే పూర్తి స్థాయి జమిలీ.?

**- బిల్లులో బయటకు రాని సంచలన విషయం ఇదే**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమిలీ ఎన్నికల బిల్లు పెట్టడం కాదు అసలు ఎప్పుడు జమిలీ ఎన్నికలు నిర్వహిస్తారన్న సస్పెన్స్ చాలా మందిలో ఉంది. బిల్లులో ఆ విషయం ప్రస్తావించడం ఖాయంగా కనిపిస్తోంది.

అయితే విశ్వసనీయంగా తెలిసిన సమాచారం ప్రచారం జమిలీ ఎన్నికలు పూర్తి స్థాయిలో 2034లో జరుగుతాయి. ఇందుకు సంబంధించిన రోడ్ మ్యాప్ మాత్రమే చట్టంలో ఉన్నట్లుగా తెలుస్తోంది.

**వెంటనే జమిలీ ఎన్నికలు అని ఆశపడుతున్న కొన్ని పార్టీలు**

జమిలీ ఎన్నికల బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందగానే ప్రభుత్వాలన్నీకూలిపోతాయని, ఇక ఎన్నికలే అని కొన్నిపార్టీలు అనుకుంటున్నాయి. ఏపీలో వైసీపీ, తెలంగాణ బీఆర్ఎస్ ఇలాంటి జమిలీ ఎన్నికల ప్రకటనలు చేస్తున్నారు. కానీ బిల్లులో ఉన్న అంశాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. బిల్లు ఇంకా పార్లమెంట్ లో పెట్టలేదు కానీ అందులో అంశాలను మీడియా రిపోర్టు చేస్తోంది. తాజాగా బిల్లులో ఓ కీలక అంశం వెలుగులోకి వచ్చింది. ఆ ప్రకారం జమిలీ ఎన్నికలు 2034లో నిర్వహిస్తారు. అప్పటి వరకూ గ్రౌండ్ ప్రిపేర్ అయ్యేలా చట్టాల సవరణ, ఇతర జాగ్రత్తలు తీసుకుంటారని తెలుస్తోంది.

**- మహిళా బిల్లు విషయంలోనూ సేమ్ స్ట్రాటజీ**

మహిళా బిల్లు కూడా గతంలో కేంద్రం ప్రభుత్వం ఆమోదించింది. ఆ బిల్లు కూడా అంతే. వెంటనే అమల్లోకి రాదు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే అమల్లోకి

2లో..

## రాజ్యాంగాన్ని చెరబట్టింది కాంగ్రెస్ పార్టీనే

**- చరిత్రను తవ్వి కడిగిపారేసిన ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రాజ్యాంగంపై పార్లమెంట్‌లో జరిగిన చర్చలో ప్రధాని మోదీ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. నెహ్రూ హయాంలోనే రాజ్యాంగానికి తూట్లు పొడిచారని ఇష్టం వచ్చినట్లుగా ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా సవరణలు చేశారని అన్నారు. ఇందిరా గాంధీ హయాలంలో రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ ఎమర్జెన్సీ విధించారని గుర్తు చేశారు. నెహ్రూ దొంగ చాటుగా రాజ్యాంగాన్ని సవరించారని సొంత రాజ్యాంగాన్ని నడిపారన్నారు. ఎంతో మంది పెద్దలు అలా చేయవద్దని సలహాలు ఇచ్చినా నెహ్రూ వినలేదన్నారు. ఆనాటి కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సవరణలు చేశారని గుర్తు చేశారు. 1971లో ఇందిరాగాంధీ సుప్రీంకోర్టు అధికారాలను తగ్గించేందుకు

2లో..

## మనం చూసిన ఏకైక యుగ పురుషుడు ఎన్టీఆర్

**- ఆయన రూపంలో దేవుడ్ని చూశాం**



**విజయవాడ (ప్రశ్న న్యూస్)** 'యుగ పురుషుడు పుడితే చరిత్ర ఎలా మరిచిపోదో, దానికి నిదర్శనం దివంగత ఎన్టీఆర్. గత ఏడాది మొత్తం ఎన్టీఆర్ శత జయంతి జరుపుకున్నాం. ఇప్పుడు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం జరుపుకుంటున్నాం. మనం చూసిన ఏకైక యుగ పురుషుడు నందమూరి తారక రామారావు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడమంటే మొత్తం తెలుగు జాతిని గౌరవించడం. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చే వరకు పోరాడి సాధిస్తాం' అని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విజయవాడలోని పోరంకిలో నిర్వహించిన ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల్లో పాల్గొన్న చంద్రబాబు 'తారక రామం- అన్నగారి అంతరంగం' పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏపీ సీఎం చంద్రబాబు మాట్లాడుతూ చరిత్ర ఉన్నంతవరకు తెలుగు వారి గుండెల్లో నిలిచిపోయే వ్యక్తి, తెలుగింటి ఆత్మ గౌరవం, ప్రపంచ వ్యాప్తంగా అదే గుర్తింపు కలిగిన మహా శక్తి ఎన్టీఆర్. పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి రావడం కేవలం ఎన్టీఆర్‌కు సాధ్యమైంది. రంగం ఏదైనా ఆయన అడుగుపెట్టిన చోట సువర్ణాధ్యాయం. ఎన్టీఆర్ నటించిన మన దేశం నటించిన మనదేశం 75 ఏళ్లు పూర్తి చేసుకుంది. చరిత్రను చూసి స్ఫూర్తిగా తీసుకోవాలి. పల్లెటూర్లో, రైతు కుటుంబంలో నిమ్మకూరులో వెంకట్రావమ్మ, లక్ష్మయ్య చౌదరి దంపతులకు 1923 మే 25 జన్మించిన

2లో..

## మాదిగలకు న్యాయం చేసి తీరుతాం

**- ఎస్సీ వర్గీకరణపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాదిగలకు సంబంధించి అనుకూల నిర్ణయం తీసుకుంటామని సార్వత్రిక ఎన్నికల సమయంలో, తెలంగాణలో ఎన్నికల ప్రచారంలోనూ రాహుల్ గాంధీ స్పష్టమైన ప్రకటన చేశారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అంశంలో కాంగ్రెస్ పార్టీ విధానం స్పష్టంగా తెలియజేశామన్నారు.

**- తెలంగాణ ప్రభుత్వం కీలక పాత్ర**

గ్లోబల్ మాదిగ డే-2024 కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 'తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న మాదిగ ఉపకులాల రిజర్వేషన్ల కేసులో బలమైన వాదనలు వినిపించేలా మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో లాయర్లను నియమించాం. సుప్రీంకోర్టులో తీర్పు దానంతట అదే రాలేదు. తెలంగాణ ప్రభుత్వం క్రియాశీలక పాత్ర పోషించింది. సుప్రీంకోర్టు తీర్పును తూచా తప్పకుండా అమలు చేస్తుందని తెలంగాణ శాసనసభ వేదికగా స్పష్టంగా ప్రకటించాం.

**- ప్రజల ఆకాంక్ష మేరకు నిర్ణయాలు**

తెలంగాణ సమస్యలా మాదిగల సమస్య జఠిలం అయింది. కానీ ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు సైతం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. మీ వాదనలో బలం ఉంది. మాదిగలకు న్యాయం చేయాలన్న ఆలోచన మా ప్రభుత్వానికి ఉంది. న్యాయపరమైన చిక్కులు రాకుండా అమలు చేసేలా అధ్యయనం చేసేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జ్యుడీషియల్ కమిషన్ ను మా ప్రభుత్వం నియమించింది. మరో వారం రోజుల్లో కమిషన్ తమ నివేదిక ప్రభుత్వానికి ఇచ్చే అవకాశం ఉంది. సీఎం పేషీలో మాదిగలు ఉండాలన్న ఆలోచనతో డా.సంగీతని నియమించుకున్నాం. 100 ఏళ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వీసీగా ఒక మాదిగని నియమించాం. ఐఐటీ వీసీగా, విద్యా కమిషన్ మెంబర్ గా, ఉన్నత విద్యా శాఖలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాం. స్కిల్ యూనివర్సిటీ బోర్డు డైరెక్టర్ గా పగిడి పాటి దేవయ్యను నియమించుకున్నాం. మాదిగ సామాజిక వర్గానికి అందరికంటే ఎక్కువ అవకాశాలు కల్పిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం జరగనివ్వదు. న్యాయం చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తాం. కొన్ని నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు చేయడంలో కొంత ఆలస్యం కావచ్చు. కానీ మీకు తప్పక న్యాయం చేస్తాం. నా రాజకీయ ప్రస్థానంలో మాదిగ సామాజిక వర్గం పాత్ర ఎంతో ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు న్యాయం చేసే బాధ్యత నాది' అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## క్లీన్ ఎనర్జీ పోలీస్ రెస్పాన్స్

**- చంద్రబాబుతో ఎస్ఏఈఎల్ ప్రతినిధుల భేటీ**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల తెచ్చిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024కి అంతర్జాతీయ స్థాయిలో స్పందన వస్తోంది. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌కు మరో అంతర్జాతీయ పరిశ్రమ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీలో ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పెట్టుబడులు పెట్టనున్నట్లు సమాచారం. ఏపీలో ఎస్ఏఈఎల్ 1200 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్ నిర్మాణం చేపట్టనుంది. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఎస్ఏఈఎల్ ప్రతినిధులు ఇటీవల ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీలో ఏపీలో సోలార్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, చెత్త నుంచి విద్యుత్ తయారీ కార్యక్రమాలు, సోలార్ ప్యానెళ్ల తయారీ రంగం గురించి చర్చించారు.

2లో..

## భవిష్యత్ తరాలపై పెట్టుబడి

**- సీఎం రేవంత్ రెడ్డి కమిట్మెంట్ కి ఇదే నిదర్శనం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గురుకులాలలో సమూల మార్పులు తీసుకురావడానికి ప్రణాళికలు రచిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్ లో గురుకులాలలో కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిలుకూరు రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులతో

2లో..

## చంద్రబాబు మళ్లీ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు

**- విజన్ 2047పై షర్మిల సెటైర్లు**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** సోషల్ మీడియా వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలపై విమర్శల వర్షం కురిపిస్తున్న ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తాజాగా మరో ట్వీట్ చేశారు. విభజన హామీల అమల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని వైఎస్ షర్మిల సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి ఈ డాక్యుమెంట్ విడుదల చేశారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ 2047 గురించి వైఎస్ షర్మిల సెటైర్లు గుప్పించారు. విజన్ 2047 పేరుతో చంద్రబాబు మళ్ళీ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారన్న వైఎస్ షర్మిల ఆంధ్రప్రదేశ్ దశ - దిశ మారాలంటే కావాల్సింది విజన్లు కాదనీ విభజన హామీలని

2లో..



## ఆ తెలంగాణ తల్లి విగ్రహానికి కాంగ్రెస్ మాతగా నామకరణం

**- తెలంగాణ జాగృతి తీర్మానం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహానికి కాంగ్రెస్ మాతగా నామకరణం చేస్తూ తెలంగాణ జాగృతి తీర్మానం చేసింది. తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను చూస్తే తెలంగాణ సమాజాన్ని చూసినట్లు ఉంటుందని, కానీ తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ లేకపోతే మన సమాజంలో స్నేహశీలత, సుహృధ్భావం ఎలా కనిపిస్తుంది ? అని ప్రశ్నించింది.

**- అస్తిత్వాన్ని దెబ్బతీసే ధైర్యం ఎవరికీ లేదు**

తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. 'మన సంస్కృతిపై దాడి జరుగుతుంటే ప్రతీ ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ తల్లిపై ప్రేమ లేదు కనుక సీఎం రేవంత్ రెడ్డి రూపం మార్చారు. తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను చూస్తే తెలంగాణ సమాజం గుర్తుకొస్తుంది. అందరం కలిస్తేనే ఒక అందమైన బతుకమ్మ అవుతుంది. అందరం కలిస్తేనే అందమైన సమాజం అవుతుందని బతుకమ్మ సందేశం ఇస్తుంది. మన అస్తిత్వాన్ని దెబ్బతీసే ధైర్యం ఎవరికీ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అలాంటి ప్రయత్నాలు జరుగుతుంటే

2లో..

## లోక్‌సభలో ద్రోణాచార్య, ఏకలవ్య కథ చెప్పిన రాహుల్

**- బీజేపీ ఎంపీల నవ్వులు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో లోక్‌సభలో ప్రత్యేక చర్చ నిర్వహించారు. ఈ క్రమంలోనే రాజ్యాంగం గురించి సభ్యులు వివిధ రకాల ప్రసంగాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం గురించి మాట్లాడుతూనే మహాభారతంలోని ద్రోణాచార్యుడు, ఏకలవ్యుడి కథను రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రస్తావించారు. ఈ క్రమంలోనే ఈ కథ చెబుతూ రాహుల్ గాంధీ పొరపాటుగా అన్న కొన్ని పదాలతో బీజేపీ ఎంపీలు, ఎన్డీఏ కూటమి ఎంపీలు ఒక్కసారిగా నవ్వులతో సభను దద్దరిల్లేలా చేశారు. దేశంలో ప్రస్తుతం యుద్ధం జరుగుతోందని

2లో..

## నాకు అండగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతలు

**- చట్టానికి కట్టుబడి ఉంటానన్న అల్లు అర్జున్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తనకు అండగా నిలిచిన అభిమానులందరికీ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఉదయం జైలు నుంచి విడుదలైన ఆయన జూబ్లీహిల్స్‌లోని నివాసానికి చేరుకున్న అనంతరం మీడియాతో

2లో..

## 5 ఏళ్లలో రోడ్డు ప్రమాదాల్లో 7.77 లక్షల మంది బలి

**- టాప్-10లో తెలుగు రాష్ట్రాలు జాబితా విడుదల**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక ఏటా లక్షల మంది దుర్మరణం పాలవుతున్నారు. అజాగ్రత్త, నిర్లక్ష్యం, అతి వేగం, మద్యం మత్తు సహా అనేక కారణాలతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే దేశంలో గత ఐదేళ్లకు

2లో..

